## క్లుప్తంగా

### హర్యానాలో బీజేపీ విజయంపై హర్షం

**పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి**

**తుక్కుగూడ:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి బీజేపీని గెలిపించడం హర్షణీయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మంగళవారం పేర్కొన్నారు. బీజేపీ గెలిపించినందుకు ఆయన ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

### బీజేపీ నాయకుల సంబరాలు

**పహాడీషరీఫ్:** హర్యానా రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై బీజేపీ నాయకులు మామిడిపల్లి గ్రామంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడు మహ్మద్ నయీం మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న సుస్థిర పాలనను చూసి ప్రజలు బీజేపీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ఎన్నో మోసపూరిత వాగ్దానాలు చేసినా ప్రజలు విశ్వసించలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్జని గణేశ్‌గౌడ్, కె.రంగనాథ్, జి.పద్మారావు, ఎ.యాదగిరి, పురుషోత్తం, అర్జున్, సదానందం, సుభాష్, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### రేపు ఇబ్రహీంపట్నంలో బతుకమ్మ సంబరాలు


**ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో బతుకమ్మ సంబురాలను గురువారం సాయంత్రం ఆరు గంటలకు అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు. అంతకు ముందు సాయంత్రం 4 గంటలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేయనున్నారు.

### ఆదిబట్ల సీపీఎం కార్యదర్శిగా నర్సింహ



**ఇబ్రహీంపట్నం రూరల్:** ఆదిబట్ల మున్సిపాలిటీ సీపీఎం కార్యదర్శిగా ఎంపీపటేల్‌గూడకు చెందిన తులసిగారి నర్సింహను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిబట్లలో నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులు నర్సింహను ఎన్నుకున్నారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నర్సింహ పేర్కొన్నారు. కమిటీ సభ్యులు గోపగళ్ల పెంటయ్య, కథాల్, రంజిత్, నవీన్, వెంకటేష్‌లను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సామేలు, సిహెచ్ బుగ్గరాములు అభినందించారు.

### ఫార్మాసిటీ సీఐగా కృష్ణంరాజు



**యాచారం:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సీఐగా లిక్కి కృష్ణంరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ నర్సింహారావు మహేశ్వరం ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లారు. సీఐ కృష్ణంరాజు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

### ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**

**కడ్తాల్:** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని ఎమ్మెల్యే మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చక సిబ్బంది, ఆలయ నిర్వాహకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన సాగ్వతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, హీరాసింగ్, తులసీరాం, రామ్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

### శెట్టిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

**ఆమనగల్లు:** శెట్టిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎగిరిశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఆర్టీసీ డిపోలో డీఎంకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన బస్సు సంతోష్‌నగర్ నుంచి దొడ్లపహాడ్ వరకు వస్తున్నక్రమంలో వయా శెట్టిపల్లి గ్రామం వరకూ పొడిగించాలని వినతిప్రతంలో కోరారు. ఈ విషయంలో స్పందించిన డీఎం రెండ్రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింహ, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడ: రావిర్యాలలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



హుడాకాంప్లెక్స్: పూజలో పాల్గొన్న భక్తులు

# కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు

**పహాడీషరీఫ్:** జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాం కాలనీలో దేవి నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారి ప్రాంగణంలో సోమవారం రాత్రి చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముత్యాలు డ్యాన్స్ అకాడమీ మాస్టర్ మంజు ప్రియ స్థానిక నాయకులు ఎం.వివేకానంద(కపిల్) గౌడ్, షేక్ జహంగీర్, ఎనగండ్ల శ్రీధర్ గౌడ్, ఉష్కెమూరి నిరంజన్, దామోదర్ సచిన్ సోనిలను ఘనంగా సన్మానించారు.

#### హుడాకాంప్లెక్స్‌లో..

**హుడాకాంప్లెక్స్:** సరూర్‌నగర్ డివిజన్ పంజాల అనిల్‌కుమార్ కాలనీలో విజయ దుర్గా దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని చండీదేవి రూపంలో అలంకరించి అభిషేకం, అర్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంటూరి విద్యారెడ్డి, ధర్మకర్తలు అంకిరెడ్డి, చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ వెంపటి అశోక్‌బాబు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

#### కందుకూరులో..

**కందుకూరు:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద దుర్గామాత పూజలు కొనసాగుతున్నాయి.

#### మహాలక్ష్మిదేవిగా అమ్మవారు

**తుక్కుగూడ:** మున్సిపాలిటీ రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. ఆరోరోజు అమ్మవారు మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

#### మీర్‌పేటలో..

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో దేవీశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి మంగళవారం మీర్‌పేటలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కీసర యాదిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మీర్‌పేట చౌరస్తాలోని కాశీనర్మదేశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారి మండపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

#### కుంకుమార్చన

**కందుకూరు:** కందుకూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద మంగళవారం రాత్రి మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.



కందుకూరు: లేమూరులో దుర్గాదేవి మండపం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మీర్‌పేట: అమ్మవారి పూజలో పాల్గొన్న నాయకులు



కందుకూరు చౌరస్తాలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



పహాడీషరీఫ్: అమ్మవారిని దర్శించుకున్న స్థానిక నాయకులు



పహాడీషరీఫ్: పూజలో చిన్నారులు తదితరులు



మీర్‌పేట: కాశీనర్మదేశ్వరస్వామి దేవాలయంలో కుంకుమార్చన

### బాలాపూర్ డీఐకి ఘన వీడ్కోలు



డీఐ మధుపై పూలు చల్లుతూ వీడ్కోలు పలుకుతున్న అధికారులు

**పహాడీషరీఫ్:** బాలాపూర్ పోలీస్‌స్టేషన్ డీఐ(డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) మధుకు మంగళవారం పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు. మంచాల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా మధు బదిలీకావడంతో మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతారెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ టి.భూపతి, ఇతర అధికారులు ఆయనను పూలమాలలతో సన్మానించి పూలు చల్లుతూ వీడ్కోలు తెలిపారు. కాగా ఇదే పోలీస్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న భూపతి భువనగిరి సీసీఎస్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో భువనగిరి ట్రాఫిక్ పీఎస్‌కు చెందిన ఎం.సుధాకర్ బాధ్యతలు తీసుకోనున్నారు. ఇక పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ డీఐ ఎస్.దేవేందర్ ఎల్.బీ.నగర్ సీసీఎస్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో సీ.హెచ్.జితేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.

### వినియోగదారులు తస్మాత్ జాగ్రత్త!

**వినియోగదారుల ఫోరం నియోజకవర్గ ఇన్‌చార్జి అంజయ్య**



**కందుకూరు:** పండుగ పూట సరుకులు కొనే వినియోగదారులు బిల్లులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలంగాణ వినియోగదారుల ఫోరం మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి తాళ్ల అంజయ్య కోరారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వినియోగదారులను ఎలా మోసం చేస్తున్నారో ఓ స్టోర్‌లో ఎదుర్కొన్న అనుభవాన్ని వివరించారు.తను ఓ స్టోర్‌లో కొన్ని సరుకులు కొనుగోలు చేయగా, వాటితో పాటు మరొక వస్తువు అదనంగా నమోదు చేసి బిల్లు ఇచ్చారన్నారు. ఆలస్యంగా గుర్తించి నిర్వాహకుల్ని నిలదీస్తే పొరపాటు అయిందని తిరిగి నగదు చెల్లించారన్నారు. ఇలా తనకే రెండు పర్యాయాలు జరిగిందని గుర్తు చేశారు. సాధారణ ప్రజలు బిల్లులోని వస్తువులను సరిచూసుకోకుండా హడావిడిగా చెల్లింపులు చేసి మోసపోతున్నారన్నారు. పండుగ వేళలో రద్దీ ఎక్కువగా ఉంటుందని, మోసపోయే ప్రమాదం అధికంగా ఉంటుందన్నారు. ఏ స్టోర్‌కు వెళ్లినా జాగ్రత్తగా బిల్లులు సరిచూసుకోవాలని సూచించారు.

## ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని వినతి

**కడ్తాల్:** గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు ఆర్‌వీ కర్ణన్‌కు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. వెంటనే మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నరేందర్‌రెడ్డి, నర్సింహ, అశోక్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## పోలీసుల అనుమతి తప్పనిసరి



డీజే నిర్వాహకులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి

**ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి**

**మొయినాబాద్:** డీజే నిర్వాహకులు న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు, ఈవెంట్లలో డీజే పెట్టాలనుకుంటే ముందే అనుమతి తీసుకోవాలన్నారు. డీజే ఏర్పాట్లు మూడు కేటగిరీలుగా ఉన్నాయన్నారు. ఇందులో ఇండోర్‌లో నిర్వహించే ఈవెంట్లు, ఔట్ డోర్ ఈవెంట్లు, ర్యాలీగా నిర్వహించే ఈవెంట్లలో న్యాయస్థానం సూచించిన విధంగానే డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించాలన్నారు. అనుమతి లేకుండా డీజేలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎస్సై ముజఫర్‌అలీ, ఏఎస్సై శివారెడ్డి, డీజే నిర్వాహకులు పాల్గొన్నారు.

#### లైసెన్స్ తీసుకోవాలి

**శంకర్‌పల్లి:** సౌండ్ సిస్టం(డీజే) వాడాలంటే లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో పట్టణం, మండలంలోని సౌండ్ సిస్టం(డీజే) యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. డీజేల వాడకంపై పోలీసు ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఎవరైనా డీజేలు వాడాలంటే రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని, లేకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై సుందరయ్య, సౌండ్ సిస్టం యజమానులు పాల్గొన్నారు.

### డంపింగ్ యార్డును తరలించాలని వినతి

**షాద్‌నగర్:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామ శివారులో ఉన్న డంపింగ్‌యార్డును వెంటనే తరలించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెత్తను డంప్‌తో విపరీతమైన దుర్వాసన వస్తోందని, ఈగలు, దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా రోగాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. డంపింగ్‌యార్డును తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగపాగ జగయ్య, వెంకటేశ్‌గౌడ్, ఆంజనేయులు, నర్సింలు, సోమ్లానాయక్, ఆనంద్, రమేశ్, మోహన్, హరీశ్, శ్రీహరి, శివ, రాము ఉన్నారు.

### పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం రూరల్:** దసరా పండగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ యువ నాయకుడు ఉడుతల సతీష్‌గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్ గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు ఆయన దుస్తులు అందజేశారు. రాఘవేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, అశోక్ ముదిరాజ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

### క్రీడలతో మానసికోల్లాసం

**మొయినాబాద్‌రూరల్:** క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని స్వచ్ఛంద సేవా నాయకుడు బండ్లగూడ శ్రీధర్ పేర్కొన్నారు. అజీజ్‌నగర్ గ్రామంలో రవికాంత్‌రెడ్డి, శ్రీనారెడ్డిలు ఆధ్వర్యంలో చేవెళ్లలో పోటీలు జరుగుతున్నాయి. మొయినాబాద్, శంకర్‌పల్లి, నవాబ్‌పేట్, చేవెళ్ల, షాబాద్ మండలాల్లోని క్రికెట్ జట్టులు పోటీపడుతున్నాయి. మాజీ వార్డు సభ్యురాలు బండ్లగూడ సుధాశ్రీధర్ క్రికెట్ కిట్‌తో పాటు డ్రెస్సులు పంపిణీ చేశారు.

### కనుల పండువగా చక్రతీర్థం

**పహాడీషరీఫ్:** ఐదురోజులుగా వైభవంగా కొనసాగిన మామిడిపల్లిలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ప్రధాన అర్చకుడు సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో ఉదయం బాలభోగం, హవనం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకెళ్లి అభిషేకం నిర్వహించి చక్రతీర్థం చేశారు. ఈ మహాత్కార్యాన్ని కళ్లార చూసేందుకు మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌర్యాలు కలగకుండా ఈఓ మురళీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం ఏర్పాట్లు పర్యవేక్షించారు. సాయంత్రం నిర్వహించిన ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో దాతలు దామోదర్ సచిన్ సోని, వాసుదేవారెడ్డి, నాయకులు లాల్ సతీశ్‌గౌడ్, ఆదిల్ల జంగయ్య, లాల్ శేఖర్‌గౌడ్, సి.చెన్నయ్య, కల్లెం నరేశ్‌గౌడ్, జి.శేఖర్‌ముదిరాజ్, ఎ.నరేందర్, ఎలిగెపల్లి అనిత, రాధిక, గుర్జని శ్రీనివాస్‌గౌడ్, లాల్ విజయ్‌గౌడ్, ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కోనేరులో చక్రతీర్థం నిర్వహిస్తున్న పురోహితులు



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు



ఆమనగల్లు: బతుకమ్మ ఆడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు

## సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

**ఆమనగల్లు:** సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని సీడీపీవో శాంతిరేఖ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తల్ మండలాలలోని అంగన్‌వాడీ కార్యకర్తలు బతుకమ్మలతో ఐసీడీఎస్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు బతుకమ్మలకు పూజలు నిర్వహించి ఆడిపాడి సందడిచేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శాంతిరేఖ, సూజర్‌వైజర్లు భక్తశబరి, జయమ్మ, సరళ, బాలమణి, కవిత, తిరుమల, పద్మ, అనిత, ఉమ, రాధిక తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: బతుకమ్మలకు పూజలు చేస్తున్న సీడీపీవో శాంతిరేఖ తదితరులు

## దారి.. ధ్వంసం!

- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రోడ్డు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

**కందుకూరు:** మండల పరిధిలోని మురళీనగర్–చిప్పలపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారి ఛిద్రమైంది. ఆ రెండు గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల మేర ఉన్న దారిపై చాలా ప్రాంతాల్లో గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రివేళలో ఆ రోడ్డుపై కొత్తవారు ప్రయాణించాలంటే అదుపుతప్పి ప్రమాదాలబారిన పడాల్సిందే. అధికారుల స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



అధ్వానంగా మురళీనగర్ చిప్పలపల్లిరోడ్డు